క్లుప్తంగా

నారాయణమ్మ మృతికి నివాళి



సోమశిల: కామిరెడ్డిపాడుకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు కత్తి ప్రభుదాస్ వదిన నారాయణమ్మ (54) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఆమె భౌతికకాయాన్ని జెడ్పీటీసీ రాపూరు వెంకటసుబ్బారెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కత్తి ప్రభుదాస్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జేసీఎస్ కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, నాయకులు తిరుమలరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పెంచలయ్య, మలినేని చంద్రశేఖర్‌నాయుడు, వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దానియేలు, తదితరులు ఉన్నారు.

నేడు శ్రీనివాస కల్యాణం

ఉదయగిరి: గండిపాళెం జలాశయం ఆవరణలోని సిద్దేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో లోక కల్యాణార్థం శ్రీదేవిభూదేవి సమేత శ్రీనివాస కల్యాణ మహోత్సవాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు ఎల్ వెంకటప్రసాద్‌శర్మ గురువారం తెలిపారు. భక్తులు కల్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

రేపు సామాజిక తనిఖీ బహిరంగ సభ

సీతారామపురం: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 12వ విడత సామాజిక తనిఖీ బహిరంగ సభను శనివారం నిర్వహించనున్నట్లు ఏపీఓ సుభాషిణి గురువారం తెలిపారు. 2021 ఏప్రిల్ నుంచి 2022 మార్చి 31వరకు మండలంలో రూ.9 కోట్లతో చేపట్టిన ఉపాధి పనుల్లో గుర్తించిన అవకతవకలను సామాజిక తనిఖీ బృందాలు చదివి వినిపించనున్నట్లు వివరించారు. ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

నేడు కలిగిరిలో 'జగనన్నే మా భవిష్యత్తు'

కలిగిరి: కలిగిరి పంచాయతీలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి గురువారం తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు మెట్టుకూరు ధనుంజయరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఫ్యామిలీ డాక్టర్ సేవలు



చేజర్ల: నాగులవెలటూరులో గురువారం ఫ్యామిలీ డాక్టర్ సేవలను అందజేశారు. చిత్తలూరు పీహెచ్‌సీ డాక్టర్ జ్యోతి తన సిబ్బందితో కలిసి రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. గర్భిణులు, బాలింతలను పరీక్షించి ఆరోగ్య సూచనలు చేశారు. ఫ్యామిలీ డాక్టర్ సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హెల్త్‌సూపర్‌వైజర్ సుప్రజ, సీహెచ్‌ఓ, ఏఎన్ఎంలు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయ సెస్సు చెల్లించాలని వినతి

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మర్రిపాడు మండలంలోని పంచాయతీల నుంచి గ్రంథాలయ సంస్థకు రావాల్సిన సెస్సు బకాయిలను చెల్లించాలని మర్రిపాడు గ్రంథాలయ అధికారి నారాయణరావు కోరారు. ఈ మేరకు ఎంపీడీఓ మస్తాన్‌ఖాన్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు.

ఆత్మకూరు: మున్సిపాలిటీ నుంచి గ్రంథాలయ సంస్థకు రావాల్సిన సెస్సు బకాయిలను చెల్లించాలని గ్రంథాలయాధికారి ఓంకారం రాజు కోరారు. ఈ మేరకు మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్, జేఈ ప్రసాద్, ఆర్ఐ ఖాసీంను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు.

నేటి నుంచి అగ్నిమాపక వారోత్సవాలు

ఆత్మకూరు: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం నుంచి అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆత్మకూరు అగ్నిమాపక శాఖ అధికారి విజయ్‌కుమార్ గురువారం తెలిపారు. వారం రోజుల పాటు పాఠశాలలు, పట్టణంలోని ప్రధాన కూడళ్లలో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించనున్నట్లు వివరించారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు



అల్లూరు: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని పంజాబ్ నేషనల్ బ్యాంకు(పీఎన్‌బీ) అల్లూరు బ్రాంచ్ మేనేజర్ దర్శన్‌కుమార్ పేర్కొన్నారు. పీఎన్‌బీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం బ్యాంకు సిబ్బందితో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. ఖాతాదారులకు పంచిపెట్టారు.

రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం



వింజమూరు: కరపత్రం ఇస్తున్న మెట్టుకూరు



మర్రిపాడు మండలం బూదవాడలో..



ఆత్మకూరు:11వ వార్డులో ..



సీతారామపురం: పడమటిరొంపిదొడ్లలో..



కొండాపురంలో..



వరికుంటపాడు: జడదేవిలో..



ఉదయగిరి: బండగానిపల్లెలో..



ఆత్మకూరురూరల్‌లో..

ఉదయగిరి(వింజమూరు): రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు మెట్టుకూరు ధనుంజయరెడ్డి పేర్కొన్నారు. వింజమూరులోని బీసీ కాలనీలో గురువారం నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు గడప గడపకు చేరడంతో ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలను సమన్వయపరచి వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషిచేస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రేవునూరు శ్రీనివాసులురెడ్డి, సొసైటీ అధ్యక్షుడు జూపల్లి రాజారావు, సర్పంచ్ ఎన్ సుజన, ఎంపీటీసీ పురుషోత్తం, వైఎస్సార్‌సీపీ నాయకులు గోవిందరెడ్డి, నరసింహారెడ్డి, చెంచురెడ్డి, లెక్కల సుధాకర్‌రెడ్డి, రేవునూరు కొండారెడ్డి, గణపం పెదమాలకొండారెడ్డి, భోజనపు గోపి,రొడ్డా కొండయ్య, బాలిరెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, బయ్యపురెడ్డి విజయకృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్య నాయకులతో మంతనాలు

వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు మెట్టుకూరు ధనుంజయరెడ్డి వింజమూరు ముఖ్య నాయకులు జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి, ఎంపీటీసీ పల్లాల కొండారెడ్డి, నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డితో మంతనాలు జరిపారు. వారి అభిప్రాయాలు తెలుసుకుని వారి సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని కోరారు.

సీతారామపురం: రాష్ట్రంలోని అన్ని వర్గాల్లోని పేదల అభివృద్ధికి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారి జీవితాల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెలుగులు నింపుతున్నారని ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి పేర్కొన్నారు. బసినేనిపల్లి పంచాయతీ పడమటి రొంపిదొడ్లలో సర్పంచ్ పల్లె విజయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ముటుకుందు సుబ్బారెడ్డి, బండ్ల గురవయ్య, సుంకే వెంకటేశ్వర్లు, ముటుకుందు తిరుపతిరెడ్డి, ఊజల రామిరెడ్డి, సచివాలయ కన్వీనర్ తమ్మిశెట్టి శ్రీనివాసులు, వలంటీర్లు, గృహసారథులు, సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

ఉదయగిరి: బండగానిపల్లె పంచాయతీ బిజ్జంపల్లెలో కొట్టాలపల్లి సొసైటీ మాజీ అధ్యక్షుడు మూలె వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో 'జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధికి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని వారి అనుమతితో ఇళ్లకు, సెల్‌ఫోన్లకు స్టిక్కర్లు అంటించారు. వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ మూలె సుబ్బారెడ్డి, నాయకులు అక్కుల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వరికుంటపాడు: జడదేవిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. జెడ్పీటీసీ రావిళ్ల నాగేంద్ర, పార్టీ మండల కన్వీనర్ ఆంద్రా బాలగురవారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కామేపల్లి వెంకటరత్నం, వైస్‌ఎంపీపీ డీ మధు, నాయకులు జీ పుల్లయ్య, మానం మస్తానయ్య, చిందె నారాయణ, చెన్నారాయుడు, బొమ్ము వెంకటరెడ్డి, నారాయణ, మధు, బాలచంద్ర, ఏనుగు వెంకటేశ్వరరెడ్డి, ఇజ్రాయేలు, తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం : మండల కేంద్రమైన కొండాపురంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిమ్మిలి రాజేంద్రప్రసాద్, మాజీ కన్వీనర్ కర్తం శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు మెట్టుకూరి ధనుంజయరెడ్డి పాల్గొన్నారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ముందుగా శెట్టిపాలెం పంచాయతీ తూర్పుజంగాలపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి గ్రామంలో తిరిగారు. పార్టీ మండల మాజీ కన్వీనర్ యారవ నరసింహారావు, ఎంపీటీసీలు మల్లికార్జున, బీ మాల్యాద్రి, అంకయ్య, సర్పంచ్‌లు రాజశేఖర్, వీ మాల్యాద్రి, పీ మాల్యాద్రి, శేఖర్, నాయకులు బొడ్డు మాధవరెడ్డి, మాల్యాద్రి, చినకొండయ్య, వెంకట రమణయ్య, యరజాల మాల్యాద్రి, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు: సింగపేటలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు దండా కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లకు గురువారం అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో ప్రప్రథమంగా సింగపేటలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని పూర్తి చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇందుకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సింగపేటలో మూడ్రోజుల్లోనే 1164 ఇళ్లను సందర్శించామని, 95 శాతం మంది తమ ఇళ్లకు జగనన్న స్టిక్కర్‌ను సంతోషంగా అంటించుకుని మద్దతు తెలిపారని వివరించారు. 2024 ఎన్నికల్లో మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని గెలిపించుకోవడం మనందరి బాధ్యతన్నారు. నాయకులు నీలం సాయికుమార్, ఉస్మాన్, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, చినపెంచల్‌రెడ్డి, రాజేష్, రవి, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: పట్టణంలోని అన్ని వార్డుల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. 6,7,11 వార్డుల పరిధిలో కౌన్సిలర్లు నోటి విజయ్‌జ్యోతి, సయ్యద్ నౌషాద్‌బేగం, గుడి సంధ్య ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జీ వెంకటరమణమ్మ, వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, పార్టీ పట్టణాధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సీహెచ్ ఆదిశేషయ్య ఇంటింటికి తిరిగి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కౌన్సిలర్లు మహబూబ్‌బాషా, పీ పెంచలయ్య, కామాక్షయ్య నాయుడు, నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, సయ్యద్ జమీర్, కలాం, టీ సురేష్, ఖాజావలి, వెంకటరమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): బూదవాడలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ హరిబాబు, ఉపసర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, స్థానిక నాయకులు శివసాయికుమార్‌రాజు, తదితరులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

ఆత్మకూరురూరల్: మండలంలోని కరటంపాడు, రావులకొల్లు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల జేసీఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర పాల్గొని ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఇళ్లకు జగనన్న స్టిక్కర్లను అంటించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు శేషయ్య, ఖాసీం, తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

పురుషామృగంపై సంగమేశ్వరుడు



సంగం: స్థానిక సంగమేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి కామాక్షీదేవి సమేత సంగమేశ్వరస్వామి పురుషామృగ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. కామాక్షితాయి, సంగమేశ్వర స్వామి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి పురుషామృగ వాహనంపై కొలువుదీర్చి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

రీసర్వేతో భూసమస్యలు పరిష్కారం

ఉదయగిరి: తిరుమలాపురం పంచాయతీ గుడినరవలో భూముల రీసర్వేపై గురువారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సచివాలయంలో నిర్వహించిన గ్రామసభకు తహసీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి హాజరై రీసర్వేపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు రీసర్వే చేపడుతోందని తెలిపారు. సర్వే సిబ్బందికి రైతులు సహకరించాలని కోరారు. వీఆర్వో దయానాశ్రీ, సర్వేయర్ రవి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పది పరీక్ష కేంద్రాల తనిఖీ



ఉదయగిరి: పట్టణంలోని పదో తరగతి పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ శ్రీనివాసులురెడ్డి గురువారం తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన వసతులు, పరీక్షల నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట సీపీ నరసింహారావు ఉన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వంపై సమీక్ష

చేజర్ల: మండలంలోని పాడేరు సచివాలయంలో ఎంపీడీఓ విజయలలిత ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వంపై సమీక్షను గురువారం నిర్వహించారు. పాడేరు, గొల్లపల్లి, తిమ్మాయపాళెం గ్రామాల్లోని సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పీఎంఏవై కింద రెండు గృహాలు మంజూరయ్యాయని, లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు. సచివాలయంలో ప్రింటర్ లేదని సిబ్బంది చెప్పడంతో సర్పంచ్‌లు తాము అందజేస్తామని తెలిపారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు శీనయ్య, చంద్రమౌళి, కాంతమ్మ పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు



రికార్డులను తనిఖీ చేస్తున్న వైద్యాధికారులు

ఆత్మకూరు: పట్టణంలోని అభిరామ్ ఆస్పత్రి, కేకేఆర్, ఎస్‌వీపీ, బీఎస్సార్ ఆస్పత్రులతో పాటు నిత్యా డయోగ్నస్టిక్ సెంటర్లోని స్కానింగ్ కేంద్రాలను జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీఈఎంఓ బీ శ్రీనివాసరావు, హెచ్ఈఈఓ బీ నరసింహారావు ఆధ్వర్యంలో స్కానింగ్ రికార్డులను పరిశీలించి చేయించుకున్న వారి వివరాలను నిర్ధారించుకున్నారు. లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, ఎవరైనా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తొలిసారి పట్టుబడితే రూ.10వేలు జరిమానా, మూడేళ్ల జైలు, రెండోసారి పట్టుబడితే రూ.50వేలు జరిమానా, ఐదేళ్ల జైలుతో పాటు లైసెన్స్‌లు రద్దు చేస్తామన్నారు. వైద్యులు మేకపాటి దీప్తి, సుధాకర్ రెడ్డి, అరుణ, హారిక, షకీలా, తదితరులు పాల్గొన్నారు.

'మిషన్ వాత్సల్య'తో అనాథ పిల్లలకు ఆర్థిక భరోసా



మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీడీ సౌజన్య

ఉదయగిరి(వింజమూరు): అనాథ పిల్లలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య పథకాన్ని విజయవంతం చేయాలని ఐసీడీఎస్ పీడీ సౌజన్య కోరారు. ఐసీడీఎస్ వింజమూరు ప్రాజెక్ట్ కార్యాలయంలో వింజమూరు, కొండాపురం, కలిగిరి, దుత్తలూరు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలతో గురువారం ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ అనాథ పిల్లలకు కేంద్రం ప్రతినెలా రూ.4వేలు ఆర్థిక సాయం అందజేస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు లేని పిల్లలను గుర్తించి 2022–23 స్టడీ సర్టిఫికెట్ ఆధారంగా మిషన్ వాత్సల్య పథకానికి దరఖాస్తు చేయాలని సూచించారు. బరువు తక్కువగా కలిగిన పిల్లలను గుర్తించి వారికి అనుబంధ ఆహారం అందించాలన్నా రు. జిల్లా బాలల సంరక్షణాధికారి సురేష్, వింజ మూరు సీడీపీఓ పద్మజాకుమారి, కలిగిరి పీహెచ్‌సీ డాక్టర్ మస్తాన్, సూపర్‌వైజర్లు శ్రీదేవి, హైమావతి, షకీల, విజయలక్ష్మి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు డివిజన్‌లో 5,848 గృహ నిర్మాణాలు



గృహ నిర్మాణాలపై సమీక్షిస్తున్న ఆర్డీఓ కరుణకుమారి

ఆత్మకూరు: ఆత్మకూరు డివిజన్ పరిధిలోని వైఎస్సార్ జగనన్న కాలనీల్లో 5,848 గృహ నిర్మాణాలు చేపట్టనున్నట్లు గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట దాస్ తెలిపారు. పట్టణంలోని గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో డీఈ నటరాజ్‌తో కలిసి డివిజన్ పరిధిలోని మండలాల ఏఈలతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణ ప్రాంతాల్లో గృహ నిర్మాణాల్లో పురోగతి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ శరత్, తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

ఆత్మకూరు: మున్సిపల్ పరిధిలోని వైఎస్సార్ జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆత్మకూరు ఆర్డీఓ సాధు కరుణకుమారి అన్నారు. గురువారం ఆమె తన కార్యాలయంలో హౌసింగ్ డీఈ నటరాజ్, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో గృహ నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గృహ లబ్ధిదారులకు అవగాహన కల్పించి గృహాలు నిర్మించుకునేలా చూడాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు గృహ నిర్మాణాలకు సచివాలయ, గృహ నిర్మాణ శాఖ సిబ్బంది కృషి చేయాలని కోరారు.

ఆక్రమణల తొలగింపు



దారికి అడ్డంగా నిర్మించిన ప్రహరీ(ఫైల్)

సంగం: వంగల్లులో తిప్పపారంబోకు ఆక్రమణదారులు పొలాల్లోకి వెళ్లే దారికి అడ్డంగా నిర్మించిన ప్రహరీని స్థానిక అధికారుల నివేదిక ఆధారంగా తొలగించామని తహసీల్దార్ లక్ష్మీప్రసన్న తెలిపారు. వంగల్లులో సర్వే నంబర్ 95/సీ1లోని తిప్పపారంబోకులో కొందరు పేదలు ఇళ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నారు. తిప్పపారంబోకు సమీపంలోని పొలాల్లోకి వెళ్లేందుకు రైతులు 30 ఏళ్లుగా పేదల ఇళ్ల పక్కనే ఉన్న దారిని వినియోగిస్తున్నారు. ఈ దారికి అడ్డంగా శ్రీనివాసులు అనే వ్యక్తి ఇటీవల ప్రహరీ నిర్మించాడు. దీంతో పట్టాదారుడైన రైతు మాలకొండయ్య సంగం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్సై నాగార్జునరెడ్డి వాస్తవాలు తెలుసుకునేందుకు తహసీల్దార్ లక్ష్మీప్రసన్నను సంప్రదించగా వంగల్లు వీఆర్వో, సర్వేయర్‌ను సర్వే నంబర్లు 95/సీ1, 94/2, 94/3లను సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వారిచ్చిన నివేదిక ఆధారంగా 95/సీ1 తిప్పపారంబోకు భూమిగా గుర్తించి శ్రీనివాసులకు విషయాన్ని తెలిపి దారికి అడ్డంగా నిర్మించిన ప్రహరీని జేసీబీతో గురువారం తొలగించారు. కాగా వర్షం వస్తే ఇబ్బంది లేకుండా జేసీబీతో చిన్న కాలువను ఏర్పాటు చేస్తుండగా శ్రీనివాసులు కుటుంబ సభ్యులు ఘర్షణకు దిగడంతో తహసీల్దార్, ఎస్సై నాగార్జునరెడ్డి వాహనాన్ని వెనక్కి పంపించారు. పొలాల్లోకి వెళ్లే దారికి అడ్డంగా ప్రహరీ నిర్మించడం సరికాదని సూచించారు.

గంగమ్మ ఆలయ నిర్మాణానికి నగదు విరాళం



నగదు అందజేస్తున్న మాలకొండయ్య చౌదరి

ఉదయగిరి: గండిపాళెం జలాశయం వద్ద యాదవ సోదరుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మ ఆలయ నిర్మాణానికి జీఎంకే చారిటబుల్ ట్రస్ట్ అధినేత, వైస్‌ఎంపీపీ గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి రూ.4 లక్షలు విరాళం ప్రకటించారు. గురువారం ఆయన తన నివాసంలో ఆలయ కమిటీకి తొలుత రూ.2 లక్షల నగదు అందజేశారు. అలాగే ఉదయగిరి జెడ్పీటీసీ మోది రామాంజనేయులు ఆలయ నిర్మాణానికి అవసరమైన గ్రానైట్ అందజేస్తానని హామీ ఇచ్చారు. దాతలకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య, ఆలయ నిర్వాహకులు పాముల యర్రయ్య, రాజా, నాగేశ్వరరావు, గోసు సుబ్బరాయుడు, స్థానికులు దుద్దుకూరి వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

రూ.46.50 కోట్ల పొగాకు కొనుగోళ్లు

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): డీసీపల్లి పొగాకు వేలం కేంద్రంలో మూడు రౌండ్ల వేలం ముగిసేసరికి రైతుల నుంచి రూ.46.49 కోట్ల విలువైన పొగాకును కొనుగోలు చేసినట్లు వేలం నిర్వహణాధికారి డీ రాజశేఖర్ గురువారం తెలిపారు. కిలో పొగాకు గరిష్టంగా రూ.196.76, అత్యల్పంగా రూ.191.70 ధర పలికిందని తెలిపారు.

కలిగిరి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో గురువారం 786 బేళ్లను కొనుగోలు చేసినట్లు వేలం నిర్వహణాధికారి మహేష్‌కుమార్ తెలిపారు. జనరల్ క్లస్టర్‌కు చెందిన రైతులు 818 బేళ్లను తీసుకురాగా, 786 బేళ్లను కొనుగోలు చేశారని వివరించారు. కిలో పొగాకు గరిష్టంగా రూ.200, కనిష్టంగా రూ.160, సగటున రూ.187.64 ధర లభించిందని చెప్పారు. వేలంలో 9 కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం



ఆత్మకూరు: పట్టణంలోని మెయిన్ బజారులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు క్లబ్ నిర్వాహకులు తెలిపారు. వేసవి కాలం ముగిసే వరకు నిత్యం చల్లటినీటితో పాటు మజ్జిగ అందించనున్నట్లు వివరించారు. లయన్స్ క్లబ్ సభ్యులు మెంటా శ్రీనివాసులు, శ్రీనివాసరావు, పొన్నూరు హజరత్తయ్య, డీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సోమశిల అటవీ ప్రాంతంలో మంటలు

సోమశిల: సోమశిల అటవీ ప్రాంతంలో బుధవారం రాత్రి మంటలు చెలరేగాయి. సోమశిల జలాశయం వెనుక వైపున్న ఉదయగిరి వెలుగొండ రిజర్వ్ ఫారెస్ట్‌లోకి బద్వేల్ రేంజ్ పరిధి నుంచి మంటలు వ్యాపించాయి. ఆత్మకూరు రేంజర్ రామకొండారెడ్డి ఆదేశాల మేరకు డీఆర్వో ఖాజారంతుల్లా అటవీ సిబ్బంది ద్వారా మంటలను అదుపు చేశారు. బద్వేల్ అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు పొగ తాగి పడేయడంతో అగ్నిప్రమాదం చోటు చేసుకుందని ఆయన తెలిపారు. ఆత్మకూరు రేంజ్ పరిధిలో ఐదెకరాల విస్తీర్ణంలోని భూమి మీదున్న గడ్డిజాతులకు నష్టం సంభవించిందని చెప్పారు. జంతువులకు ఎలాంటి ప్రాణనష్టం లేదని తెలిపారు. ఆయన వెంట ఎఫ్‌బీఓ మహేష్, అటవీ శాఖ సిబ్బంది ఉన్నారు.

పన్నుల వసూళ్లను వేగవంతం చేయండి

జలదంకి: ఇంటి, కుళాయి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కావలి డీఎల్‌పీఓ ఆదినారాయణరావు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో గురువారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీఓ మాట్లాడుతూ సర్పంచ్‌లు, కార్యదర్శులు సమష్టిగా పన్నులను నూరుశాతం వసూలు చేసి పంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలన్నారు. చెత్త నుంచి సంపద కేంద్రాలను తరచూ తనిఖీ చేయాలన్నారు. తడిచెత్తను వర్మికంపోస్టుగా మార్చి రైతుల విక్రయించడం ద్వారా వచ్చే ఆదాయాన్ని పంచాయతీల అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు.

సీసీరోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం

ఆత్మకూరురూరల్: గండ్లవేడులో పంచాయతీ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. సర్పంచ్ మాముడూరు నరసింహులు, వైఎస్సార్‌సీపీ నాయకులు కొల్లి దొరస్వామినాయుడు, దాడి శ్రీనివాసులునాయుడు, మద్దినేని అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.